01ATP31 FFF.qxd:01ATP31 FFF.qxd 01/11/23 11:07 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 01 నవంబర్ 2023 పేజీలు : 04

అన్నదాతలను అవహేళన చేసినవారా విమర్శించేది..!

- సాగునీటి విషయంలో మా తర్వాతే ఎవరైనా..!
- జేసీ సోదరుల తీరుపై ఎమ్మెల్యే పెద్దారెడ్డి విమర్శలు

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి,అక్టోబరు31, ప్రభాతవార్త

సాగునీరడిగేందుకు వెళ్లిన పెద్దవడుగూరు రైతులను అవహేళన చేసిన జేసీ సోదరులా మా ప్రభుత్వ తీరును విమర్శించేది అంటూ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం విమర్శించారు. ఇటీవల జేసీ సోదరులు పెద్దవడుగూరు తెదేపా నాయకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆ మండల రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతామని, తన సోదరుడు జేసీ దివాకర్‌రెడ్డిని పెద్దవడుగూరు మండలానికి ఇన్‌ఛార్జిగా నియమిస్తామని జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రకటించాడంటే అతని కపట ప్రేమను ఇట్టే గ్రహించవచ్చని ఎమ్మెల్యే అన్నారు. ఏ మండలం మీద కూడా అభిమానం చూపని జేసీ ప్రభాకర్‌రెడ్డి తాను కాని, తన సోదరుడు కాని ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సాగునీరు ఎలా వదిలేవాళ్లమని పేర్కొనడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. గత 35 ఏళ్లలో పెద్దవడుగూరు మండల రైతులు జేసీ సోదరుల వద్దకు నీటి కోసం వెళితే ఏ రోజైనా నీరు వదులుతామని చెప్పిన సందర్భాలున్నాయా అంటూ స్థానికులను ఆయన ప్రశ్నించారు. సొంత నిధులు కూడా వెచ్చించి గుత్తి, పెద్దవడుగూరు, యాడికి పరిధిలోని కాలువ అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత, నాలుగేళ్ల పాటు రెండు పంటలకు సాగునీరు అందించిన ఖ్యాతి నాది, మా ప్రభుత్వానిదని పెద్దారెడ్డి పేర్కొన్నారు. రైతులంటే చిన్నచూపు, హేళన భావమున్న వారు ఎమ్మెల్యేగా, ఎంపీగా పదవి పొందినప్పటికీ ఇక్కడి నుంచి ఛాగళ్లకు వారి స్వార్థం కోసం ప్రత్యేక కాలువ తవ్వుకున్నారని, అందులో భాగంగా భూమిని సేకరించిన రైతులకు పరిహారం అందించడంలో తీరని అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. తుంగభద్ర, మిడ్ పెన్నార్ జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుముఖం పట్టిన దృష్ట్యా సరిపడా నీళ్లు వదలడం సాధ్యం కాలేదని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించి ఎన్నో కుటుంబాలను నాశనం చేసిన జేసీ సోదరులకు పెద్దవడుగూరు మీద ప్రేమ ఉందంటే ఎలా నమ్ముతారని ఆయన అన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి తన అవసరాలకు కుటుంబ సభ్యులను కూడా బలితీసుకోవడానికి వెనుకాడడని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రస్థాయిలో పేరున్న జేసీ దివాకర్‌రెడ్డిని ఒక మండలానికి ఇన్‌ఛార్జిని చేస్తానని ప్రభాకర్‌రెడ్డి చెబుతున్నాడంటే తన అన్నను ఏ స్థాయికి దిగజార్చాడో మీరే అర్థం చేసుకోండని ఆయన అన్నారు. నేను రైతు బిడ్డను కావడంతో రైతుల కష్టాలు నాకు తెలుసని, అందుకే అవకాశము న్నప్పుడల్లా సాగునీరు అందిస్తున్నానని ఆయన తెలిపారు. తమ ఉనికిని కాపాడుకోవడానికి జేసీ సోదరులు ఆపసోపాలు పడుతున్నారని, తన స్థాయి ఎక్కడి నుంచి ఎక్కడికి పడిపోయిందనే విషయాన్ని జేసీ దివాకర్‌రెడ్డి కూడా గ్రహించాలని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ జేసీ సోదరులు పల్లెల్లో కక్షలు రేకెత్తిస్తారని నేను సంయమనం పాటిస్తున్నానని ఆయన అన్నారు.

బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, సమావేశంలో పాల్గొన్న అధికారులు, బ్యాంకర్లు

అనంతపురం కలెక్టర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

జన్ సురక్ష క్యాంపెయిన్, ఘర్ ఘర్ కెసిసి అభయాన్, జగనన్న తోడు కింద 8వ విడత రుణాల మంజూరు, పశు కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలకు సంబంధించి బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన్ సురక్ష క్యాంపెయిన్‌ను అక్టోబర్ నుండి డిసెంబర్ 31వతేదీ వరకు మూడు నెలల పాటు నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన రెండవ విడతలో జిల్లాకు 24,146 మందికి బీమా చేయించాలని లక్ష్యం విధించగా అక్టోబర్ 27వతేదీ వరకు 2,249 మందికి చేయించడం జరిగిందన్నారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన రెండవ విడతలో జిల్లాకు 77,242 మందికి బీమా చేయించాలని లక్ష్యం విధించగా అక్టోబర్ 27 వరకు 4,743 మందికి చేయించడం జరిగిందని, ఆయా బ్యాంకులు వాటికి కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా క్యాంపెయిన్ చేపట్టి సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఘర్ ఘర్ కెసిసి అభయాన్ పరిధిలో అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు మూడు నెలలు క్యాంపెయిన్ చేపట్టి పిఎం కిసాన్ లబ్దిదారులకు స్యాచురేషన్ డ్రైవ్ పెట్టి కెసిసి ప్రక్రియ చేయించాలన్నారు. జగనన్న తోడు పిఎం స్వా నిధి పథకం కింద 8వ దశలో డిఆర్డిఎ పరిధిలో 12,309 మంది లబ్దిదారులకు, మెప్మా పరిధిలో అర్హులైన 6,289 మంది వీధి విక్రేతలకు రుణాలు మంజూరు చేసి నెల రోజుల్లోగా లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఇప్పటి వరకు 14,504 దరఖాస్తులను బ్యాంకులకు పంపించడం జరగగా అర్హులైన రైతులకు రుణాలను సకాలంలో మంజూరు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయం చేసుకుని గ్రామ పంచాయతీల పరిధిలో క్యాంపులు నిర్వహించాలన్నారు. బ్యాంకర్ల డ్రైవ్ నిర్వహించి సకాలంలో లక్ష్యాలను చేరుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం సత్యరాజ్, నాబార్డ్ ఏడిఎం అనురాధ, ఎడిసిసి బ్యాంకు సిఇఒ సురేఖారాణి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వమ్మ, డిఆర్‌డిఒ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, డిఎల్‌డిఒ ఓబులమ్మ, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఏఎల్‌డిఒ మానసశ్వేత, బ్యాంకు కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

అధికార పార్టీలో భగ్గుమన్న వర్గ విబేదాలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తపై కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో వాగ్వివాదం - కార్యాలయంలో ప్రైవేట్ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారన్న ఆరోపణ
- నిధులు కేటాయించడంలో అన్యాయం - ప్రతి పనికి చైర్‌పర్సన్ భర్త అడ్డు తగులుతున్నారని కౌన్సిలర్లు మండి పాటు
- పద్ధతిగా మాట్లాడాలని చైర్‌పర్సన్ నజిమున్నీసా హితవు - ఇరువురికి సర్ది చెప్పిన పట్టణ సిఐ

మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లకు సర్దిచెబుతున్న పట్టణ సిఐ

వాగ్వివాదం చేసుకుంటున్న చైర్‌పర్సన్ భర్త, కౌన్సిలర్లు

కదిరి టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

అధికార వైసీపీలో విబేధాలు భగ్గుమన్నాయి. కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాకముందే చైర్‌పర్సన్ భర్త సాధిక్‌పై కౌన్సిలర్లు ఆవులుస్వామి, మహ్మద్, తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించి వాగ్వివాదంకు దిగారు. దీంతో ఈ వర్గ విబేధాలు ఒక్కసారిగా బయట పడ్డాయి. వార్డుల్లో అభివృద్ధి కొరకు నిధులు కేటాయించలేదని వార్డుల అభివృద్ధికి చైర్‌పర్సన్ భర్త అడ్డు తగులుతున్నారని, అజెండాలో పొందు పర్చకుండా కాలయాపన చేస్తున్నారని చైర్‌పర్సన్ లేనప్పుడు కార్యాలయం తెరవాల్సిన అవసరం ఏమొచ్చిందని, కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఇతర ప్రైవేట్ వ్యాపారాలు చేస్తునాన రని కౌన్సిలర్లు ఆరోపణలు గుప్పించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ మీట్ నిర్వహిస్తుండగా పూర్తి స్థాయిలో ప్రారంభం కాకముందే చైర్‌పర్సన్ భర్త, కౌన్సిలర్లు ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పించారు. ఇక మరోవిషయం కౌన్సిలర్లు చేపట్టిన పనులకు మంజూరైన నిధుల కంటే అదనంగా ఖర్చు చేశామని ఆ డబ్లును అజెండాలో పొందు పర్చి మంజూరు అయ్యే విధంగా చర్యలు చేపట్టలేరన్న ఉద్దేశ్యంతో చైర్‌పర్సన్ భర్తపై వాగ్వివాదానికి దిగినట్లు సమాచారం. అధికార పార్టీలోని ఓ కౌన్సిలర్ ఇదే విషయంపై మాట్లాడుతూ.. చైర్‌పర్సన్ భర్త వార్డుల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడంలో ఎదుటవంటి సంబంధం లేనప్పటికీ తల దూరుస్తూ ఇష్టాను సారంగా వ్యవహరిచడం పట్లే ఘర్షణ వాతావరణం నెలకొందన్నారు. మరో కౌన్సిలర్ మాట్లాడుతూ.. చైర్‌పర్సన్ భర్తపై లేని పోని అబండాలు మోపి చెడ్డపేరు తెచ్చే విధంగా రాజకీయ కుట్రలో భాగంగానే ఘటన జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్నపట్టణ సిఐ నారాయణరెడ్డి, మున్సిపల్ కార ఆయలయానికి చేరుకుని ఇరువురికి సర్దిచెప్పి కౌన్సిల్ మీట్ జరిగే విధంగా చొరవ తీసుకున్నారు. సమావేశం ప్రారంభం కాగానే చైర్‌పర్సన్ భర్తను అక్కడి నుంచి పంపించేయాలని కన్సిలర్లు గట్టిగా అరవగా మరోసారి గర్షణ వాతావరణం నెలకొంది. సమావేశంలో అధికార పార్టీ కౌన్సిలర్ చైర్‌పర్సన్ భర్తపై విమర్శలు చేస్తూ ఏకవచనంతో మాట్లాడుతుండగా పద్ధతిగా మాట్లాడాలని చైర్‌పర్సన్ నజిమున్నీసీ హితవు పలికారు. అజెండాలో ఉన్న అంశాలపై చర్చించకుండానే ఆమోదించారు. మరో కౌన్సిలర్ మాట్లాడుతుండగా చైర్‌పర్సన్‌కు ఫోన్ రావడంతో కౌన్సిల్ మీట్ నుంచి బయటికి వచ్చేశారు. మిగిలిన కౌన్సిలర్లు ఎవరిదారిన వారు సమావేశం నుంచి యటికి వెళ్లిపోయారు. ఏది ఏమైనప్పటికీ అధికార పార్టీ కౌన్సిలర్ల మధ్య వర్గ విబేదాలు ఒక్కసారిగా బయట పడ్డాయి. కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చ లేకుండానే అ ర్థాంతరంగా ముగియడంతో పలు విమర్శలకు తావిస్తోంది.

దేశసమైక్యతకు మారుపేరు సర్దార్ వల్లభాయ్ పటేల్

-స్వాతంత్ర సమరయోధులను మరువరాదు
-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

జెండా ఊపి యూనిటి ఫర్ రన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 31, ప్రభాతవార్తప్రతినిధి:

సంస్థానాలు,రాజ్యాలుగా ఉన్న భారత దేశాన్ని కాశ్మీర్‌నుండి కన్యాకుమారి వరకు గుజరాత్‌నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు ఏకతాటిపైకి తెచ్చి నేడు ఎంతో అభివృద్ధి చెందుతున్న అగ్రగామి దేశంగా నిలిపిన మహనీయుడు,ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌అని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్.పి. ఎస్.వి. మాధవ రెడ్డిలు కొనియాడారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్‌పటేల్‌జయంతి సందర్భంగా ఏకిదివస్ రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద నుండి ఎస్‌పి కార్యాలయం వరకు కొనసాగిన రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని కలెక్టర్,ఎస్‌పిలు జెండాఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పోలీసు అధికారులు,సిబ్బంది,విద్యార్థులు పెద్ద ఎత్తునపాల్గొని విజయవంతంచేశారు. అనంతరంజిల్లా పోలీస కార్యాలయం నందు సర్దార్‌వల్లభాయ్ పటేల్ చిత్ర పటాన్ని ఉంచి పూలమాలలు వేసిజ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం దేశసమైక్యత,సమగ్రతకు అంకిత భావంతో పాటుపడతామని సిబ్బంది,విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సభలో కలెక్టర్, ఎస్‌పిలు మాట్లాడుతూ, నెహ్రూ మంత్రి వర్గంలో ఉపప్రధానిగా సేవలు అందించిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ దేశంలోని రాజ్యాలు,సంస్థానలనుఏకత్రాటిపైకి తీసుకువచ్చేందుకు ఉక్కుపాదం మోపి భారతదేశాన్ని ఒక్కతాటిపైకి తీసుకువచ్చారని, అతితక్కువ వనరులతోనే దేశ సమగ్రతను కాపడడంతో పాటు దేశరక్షణ విషయంలో కూడా ఎలాంటి రాజీ లేకుండా భారతదేశాన్ని బలోపేతం చేయడంలో ఆయన మిగతా 4

కౌన్సిల్‌లో నేలపై కూర్చుని వైసిపి కౌన్సిలర్ ఆందోళన

- డబ్బులు వెనక్కు ఇవ్వలేదని చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లను బూతులు తిట్టిన వైనం - బయటపడ్డ రెండేళ్ల కిందటి అవినీతి బాగోతం

ప్లకార్డులతో బైటాయించిన వైసిపి కౌన్సిలర్, ఆమె భర్త

హిందూపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాల్సిన మున్సిపల్, ప్రజాప్రతినిధులు సుమారు రెండేళ్ల కిందట స్థానిక పరిగి బస్టాండ్‌లోని రాజీవ్ మెమోరియల్ ట్రస్ట్ షాపుల కేటాయింపులో చేసిన భారీ అవినీతి, అధికారపక్షం కీచులాటలు మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ వేదికగా రచ్చ రచ్చ అయ్యాయి. మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం చైర్‌పర్సన్ ఇంద్రజ, కమీషనర్ ప్రమోద్‌కుమార్‌ల నేతృత్వంలో జరిగింది. కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగానే అలజడి రేగింది. తమకు ఇవ్వాల్సిన 4.50 లక్షల సొమ్మును ఇవ్వకుండా చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబీవుల్లా వేధిస్తున్నారని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రవేశ ద్వారం వద్ద రెండు గంటలకు పైగా నేలపై కూర్చుని ఏడో వార్డు వైసిపి కౌన్సిలర్ నాసిరభాను, ఆమె భర్త కింద్ షఫీ ఆందోళనకు దిగిన సంఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. ఒక దశలో సహనం కోల్పోయిన వీరిద్దరూ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లను బూతులు తిట్టారు. రెండేళ్ల కిందట స్థానిక ప్రైవేటు బస్టాండ్‌లో రాజీవ్ మెమోరియల్ ట్రస్ట్ పేరుతో వున్న 9 మున్సిపల్ దుకాణాలను నిబంధనల ప్రకారం వేలం వేసి వ్యాపారులకు ఇవ్వాల్సి న వుంది. ఇందుకు విరుద్ధంగా అప్పట్లో తొలుత ఒకరు, తదుపరి మరో ఇద్దరు కౌన్సిలర్లు సిండికేట్‌గా ఏర్పడి తామే తీసుకుని తరువాత షాపులను అనధికారికంగా వేలం వేసుకోవాలని నిర్ణయించారు. ఆ తరువాత ఆ ఇద్దరూ కౌన్సిలర్ల స్థానంలో మిగతా 4

చంద్రబాబు బెయిల్‌పై గోనుగుంట్ల హర్షం

ధర్మవరం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లభించిన మధ్యంతర బెయిల్‌పై మాజీ ఎంఎల్‌ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన నేపద్యంలో 52 రోజులుగా జైలుజీవితం గడిపిన చంద్రబాబుకు మంగళవారం హైకోర్టు 28 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని తెలిపారు. న్యాయస్థానాలపై పూర్తిగా నమ్మకంతో న్యాయపోరాటం చేసిన తీరు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. చంద్రబాబు ఆరోగ్యం, నిజాయతీని దృష్టిలో పెట్టుకుని న్యాయస్థానం 4 వారాల మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో న్యాయస్థానాలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగిందన్నారు. చంద్రబాబుపై నమోదు చేసిన పలు కేసులపై న్యాయస్థానాలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి చంద్రబాబును నిర్దోషిగా బయటకు పంపుతాయని గోనుగుంట్ల ఆకాక్షించారు. చంద్రబాబుపట్ల పెళ్ళుబికిన ప్రజాభిమానం వైసిపిని భయాందోళనకు గురిచేసిందని ఆయన గుర్తుచేశారు. కష్టకాలంలో చంద్రబాబు పక్షాన నిలబడిన అశేష ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబు బయటకు వచ్చారు.. ఇక వైసీపీకి ఆటమొదలైంది

- మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు

చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబుకు మద్యంతర బెయిల్ రావడంపై ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. అనంతపురం నగరంలోని మాజీ మంత్రి పరిటాల సునీత ఇంటి వద్ద, రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోను సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత తరలివచ్చి నఅంతపురంలోని నివాసం వద్ద టపాసులు పేల్చి మిఠాయిలు పంచుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా మాజీ మంత్రి పరిటాల సునీత మధ్యహ్నం రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేయడంతోపాటు అనంతపురంలోని నివాసం వద్ద చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఆనదాన్ని పంచుకున్నారు. మరోవైపు టపాసులు పేలుస్తూ మిఠాయిలు పంచుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ఇన్ని రోజులు చంద్రబాబు అరెస్టుపై ఇష్టం వచ్చినట్లుమాట్లాడిన వారు ఇక నుంచి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అసలైన ఆట ఇప్పటి నుంచి మొదలవుతోందని శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు ఒక్కసారి జనంలోకి వస్తే వైసీపీ పతనం ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఇంటా, ప్రతి గడప చంద్రబాబు కోసం ప్రార్థనలు చేశారని ఆయన రాక కోసం వేయికళ్లతో ఎదురు చూశారని అన్నారు. మరోవైపు పరిటాలసునీత మాట్లాడుతూ. చేయని తప్పుకు చంద్రబాబును 53 రోజులుగా అక్రమంగా జైల్లో బందించారని చివరకు ఆయనకు బెయిల్ రావడం పట్ల ప్రపంచంలోని మన వారితోపాటు యావత్ రాష్ట్రం మొత్తం హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రస్తుత ఆయనకు మధ్యంతర బెయిల్ మాత్రమే వచ్చిందని, త్వరలోనే సుప్రీం కోర్టులో కేసు కూడాకొట్టేవేసే అవకాశం ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు చంద్రబాబును బయటకి రానివ్వకుండా అడ్డుకున్నారని ఇక నుంచి ఆయనను అడ్డుకోవడం ఎవరి తరం కాదని సునీత అన్నారు. త్వరలోనే ఆయనపై పెట్టి కేసులన్నీ అక్రమమని తేలి కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారన్నారు. గ్రామ, గ్రామాన చంద్రబాబు రాకపై హర్షం వ్యక్తం చేస్తున్నారని టపాసులు పేలుస్తూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారని అన్నారు. ప్రజల గుండెల్లో ఇంత చిరస్థాయిగా పేరు సంపాదించుకున్న నేత మరొకరు లేరని పరిటాల సునీత అన్నారు.

జైలువద్ద చంద్రబాబును కలసిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త

అనారోగ్య కారణాలతో బెయిల్ మంజూరు కావడంతో జైలు నుండి బయ టకు వచ్చిన ప్రతిపక్ష నేత, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును మంగళవారం మధ్యాన్నం రాజమండ్రి సెంట్రల్ జైలువద్ద ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ కలిసారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను ఆత్మీయం గా ఆలింగం చేసుకున్నారు. చంద్రబాబు క్షేమ సమాచారాన్ని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నట్లు సమాచారం

వార్త జాతీయ దినపత్రికకు
రిపోర్టర్స్ కావలెను
అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న
వార్త జాతీయ దినపత్రికకు
ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.
తాడిపత్రి రూరల్, పెద్దపప్పూరు,
పెద్దవడుగూరు, వజ్రకరూరు
: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.
వయస్సు 40 సం॥ల లోపు
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో
04-11-2023న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు
వార్త ప్రాంతీయ కార్యాలయం
డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.
: బ్యూరో : 9848997171
: బ్రాంచ్ మేనేజర్ : 9848996402

02ATP27.qxd:02ATP27.qxd 01/11/23 10:26 PM Page 1

అధర్మం ఓడింది.. న్యాయం గెలిచింది
- ఉమామహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న టిడిపి నేతలు

అధర్మం ఓడింది.. చివరికి న్యాయమే గెలిచిందని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు అన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో ఉమా మహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణంలో సంబరాలు చేసుకున్నారు. ఎన్టీఆర్ భవన్ దగ్గర నుంచి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం ర్యాలీగా టి కూడలి వరకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కోలాహలంగా ర్యాలీగా టపాసులు పేల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదర్శ పాలనలో చివరికి నైతిక విజయం ధర్మమే గెలిచిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారన్న రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నేడు నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

భూ సర్వేను తనిఖీ చేసిన అధికారులు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

రీ సర్వేను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని పాలావాయి గ్రామంలో జరుగుతున్నటువంటి రీ సర్వే పనులను కళ్యాణదుర్గం ఆర్‌డిఓ రాణి, సుస్మిత, పర్యవేక్షించారు. కళ్యాణదుర్గం డివిజన్‌లో రీ సర్వేకు సంబంధించి ఫేజ్-3లో 52 గ్రామాలు తీసుకున్నారు. అందులో 9 గ్రామాలు రీ సర్వే పూర్త అయింది. మిగిలిన గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియ జరుగుతుంది. కళ్యాణదుర్గం మండలంలో పాళవాయి, హల్లికల్, చాపిరి గ్రామాల్లో రీ సర్వే జరుగుతోంది. ఇందులో భాగంగా ఆర్‌డిఓ పాలేవాయి గ్రామాన్ని తనిఖీ చేసి రీ సర్వే పనులను వేగవంతం చేస్తూ ప్రభుత్వం వారు ఇచ్చిన తేదీలలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్‌డిఓతోపాటు కళ్యాణదుర్గం తహశీల్దారు, డిఐలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్య దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మాట్లాడుతున్న అధ్యాపకులు

పాత్రికేయ మిత్రులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్య దినోత్సవం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించారు. వారికి బహుమతులను ఇవ్వడం జరిగింది. సమైక్య ప్రతిజ్ఞను అందరూ చేశారు.

ఖరీఫ్ వేరుశనగ క్రాప్‌కటింగ్ చేసిన ఏఓ సరిత

బ్రహ్మసముద్రం అక్టోబర్ 31 ప్రభాతవార్త,

క్రాప్ కటింగ్ చేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా ఖరీఫ్‌లో వేరుశనగ సాగుచేసి రైతుల పొలాలలో ఇన్సూరెన్స్ కోసం మండలంలోని ఎరడికెర గ్రామంలో ఏఓ సరిత,అగ్రికల్చర్ అసిస్టెంట్ ధనుంజయ రైతుల పోలాలలో వేరుశనగను క్రాప్ కటింగ్ నిర్వహించగా 50,గ్రాముల వేరుశనగ దిగుబడి వచ్చినట్టు తెలిపారు.

ముగిసిన జగనన్న ఆరోగ్య సురక్ష

బ్రహ్మసముద్రం అక్టోబర్ 31 ప్రభాతవార్త,

సమావేశంలో మాట్లాడుతున్న పీడి

నెలరోజులుగా గ్రామాలలో ప్రజల ఆరోగ్య రక్షణకై ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటివద్దకేకే వెళ్ళి వారికివున్న జబ్బులను గుర్తించి సురక్ష కార్యక్రమంద్వారా పంఛాయితీలలో డాక్టర్‌ల సలహామేరకు ప్రజలకు తగిన మందులు అందిచాలన్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామపంఛాయితీలో సర్పంచ్ మమత,ఎంపిటీసి నరసింహులు అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిడీఓ దాసా నాయక్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అధికారులతోకలిసి జాతీయ సమైఖ్యతా ప్రతిజ్ఞ చేయించారు అనంతరం కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకువున్నఆరోగ్య సమస్యలను గుర్తించే క్రమంలో వాలెంటీర్లు,సచివాలయ సిబ్బంది ఇంటివద్దకు వచ్చి వైద్యంకోసం సర్వే నిర్వహించడంలో అలసత్వం వహించివుంటే లెలపాలని అన్నారు.అనంతరం డాక్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ వైద్య బృంధం మీగ్రామానికే వచ్చివైద్యం అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని అన్నారు.మండల వ్యాప్తంగా 14 పంఛాయితీలలో 4238 మందికి వైద్యసేవలు అందించామని అన్నారు.అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ వేణుగొపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు తమ అరోగ్య సమస్యలు గ్రామస్థాయిలోనే వైద్యం అందుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రజలకు కంటిఅద్దాలను పంపిణీచేశారు.అనంతరం అంగన్‌వాడి కార్యకర్తలు గర్భవతులు తీసుకొవాల్సిన అహారం స్టాల్‌ను పరిశీలించారు.స్పెషల్ ఆఫీసర్ సచివాలయ రికార్డులను పరిశీలించి నిర్మాణంలోవున్న ప్రభుత్వ భవనాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో యంఈఓ క్రిష్ణానాయక్,డాక్టర్ అల్తాఫ్,సచివాలయ సిబ్బంది,వాలెటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విష ప్రభావంతో 15 గొర్రెలు మృతి

బెలుగుప్ప, అక్టోబర్ 31 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో ఎలగలవంక గ్రామంలో మంగళవారం విషప్రభావంతో 15 గొర్రెలు మృతి చెందాయని పశువైద్యాధికారి రమేష్ తెలిపారు. ఈ గొర్రెలు చనిపోవడానికి ముఖ్య కారణం ఆ గ్రామంలో ఆముదాకులు మొక్కలు తిని గొర్రెల మందలో 15 గొర్రెలు మృతి చెందాయని మిగతా గొర్రెలకు కూడా ఉచిత మందులను కూడా అందజేస్తూ, ఈ గొర్రెల కాపరి బోయ రమేష్‌కు 2 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని, పశువైద్యాధికారి నిర్ధారించారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు. మిగతా గొర్రెలకు మందులు ఏ విధంగా మందులు వాడాలని సూచించారు.

ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

హిందూపురం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీమనోహర్ ఆధ్వర్యంలో పట్టణంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, బడుగు,బలహీనవర్గాల ప్రజలఅభ్యున్నతికోసం 20సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని, ఇందిరాగాంధీ ప్రధానిగా ప్రవేశపెట్టిన బ్యాంకుల జాతీయం, ఎస్‌సి, ఎస్‌టిలకు భూమి పంపిణీ వంటి అనేక పథకాలు ప్రజలకు ఎప్పటికీ గుర్తిండిపోతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల సంబరాలు

హిందూపురం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం బెయిల్‌పై విడుదలైన సందర్భంగా హిందూపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. స్కిల్ డవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఏపి హైకోర్టు తీర్పు ఇవ్వడంతో స్థానిక టిడిపి నాయకులు పట్టణంలో బైకుర్యాలీ నిర్వహించి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అరెస్ట్ తరువాత రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని తెలుగు ప్రజలు ఉమ్మడి రాష్ట్రాల్లోను కర్ణాటక, తమిళనాడు ఇతర ప్రాంతాలతో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల్లోని తెలుగు ప్రజలు చేసిన పూజలు ఫలించాయని వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, కొల్లకుంట అంజనప్ప, డిఇ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే జగన్ లక్ష్యం

కార్యక్రమంలో పాల్గొన్న దీపికావేణు

హిందూపురం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయక్త దీపికావేణు అన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 2వవార్డు చౌడేశ్వరికాల నీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇదే వార్డులో వుంటున్న ఎమ్మెల్యే బాలకృష్ణ ఏరోజైనా మీ కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారన్నారు. వైసిపి హయాంలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, ఎసిపి సునీల్‌కుమార్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు శివ, ఆసిఫ్, షాజియా, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ర్యాష్ డ్రైవింగ్ చేస్తే చర్యలు

హిందూపురం టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న సిఐ

ర్యాష్ డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవని ఒకటవ పట్టణ సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని బిఎస్‌టి పెట్రోల్ పంపు వద్ద యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, ద్విచక్రవాహనం ముందు చక్రం లేపి నడపడం వేగంగా వెళ్లడం లాంటివి చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్‌లేని వారు వాహనాలు నడిపితే కూడా చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

జాతీయ సమైక్య దినోత్సవం

సర్దార్‌వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసిన దృశ్యం

బెలుగుప్ప, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో జాతీయ ఐక్య దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానో పాధ్యాఉలు వెంకట ప్రసాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి, ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. మన భారతదేశానికి మొదటి ఉప ప్రధాని, మొదటి మహిళాప్రధాని గురించి వారు చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో 2కెరన్

గుత్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పరస్కరించుకుని మంగళవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో గుత్తిలో 2కెరన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్ నుండి పోలీసు సిబ్బందితో పాటు శ్రీసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి నాలుగుస్థానాల్లో నిలచిన విజేతలకు సిఐ వెంకటరామిరెడ్డి బహుమతులు అందచేశారు. అదేవిధంగా మాజీ ఉపప్రధాని సర్దార్‌వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెన్షనర్ల కార్యాలయంలో పటేల్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.

పోలీసులు 2కెరన్ నిర్వహిస్తున్న దృశ్యం

బాబు విడుదలపై టిడిపి నేతల సంబరాలు

లేపాక్షి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జైలు నుండి విడుదలైన సందర్భంగా లేపాక్షిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయప్ప మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా 50 రోజులపైబడి జైలులో నిర్బంధించిందన్నారు. వైసిపి ప్రభుత్వం రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. రాష్ట్ర ప్రజలు వైసిపి దురాఘతాలను చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం తథ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్‌కుమార్, నాగలింగారెడ్డి, మారుతిప్రసాద్, ఆవులరెడ్డి, చం ద్రశేఖర్‌గౌడ్, సిటీ ఆంజనేయులు, డైరీ శ్రీరాములు, బుల్లెట్ రవి, సదాశివారెడ్డి, శ్రీరామిరెడ్డి, బయనపల్లి రవి, గంగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

లేపాక్షి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటియుసి నాయకులు గోవిందప్ప

మండల కేంద్రమైన లేపాక్షిలో ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం మండల కార్యదర్శి శివప్ప, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గోవిందప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా లేపాక్షి ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి గోవిందప్ప జెండా ఆవిష్కరించి కార్మికులకు, తోపుడుబండ్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను కాలరాస్తూ ప్రైవేటు వ్యవస్థలకు కొమ్ము కాస్తున్న ఈ దుర్మార్గపు ప్రభుత్వాల నుండి కార్మికులను కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి గౌతమ్‌కుమార్, వ్యవసాయ సంఘం నాయకులు గంగన్న, బాలు, వెంకటేష్, సంజీవప్ప, రమ్య, రాధమ్మ, పార్వతమ్మ, పద్మక్క, రామాంజి, గోపాల్, గంగిరెడ్డి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

భూములు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు

-కెవిపిఎస్ నాయకులు రమణ డిమాండ్

లేపాక్షి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

కొండూరు సమీపంలోని కుశలవ అర్గానిక్ ప్రొడక్ట్స్ స్వాధీనంలో వున్న దళిత భూములను తిరిగి దళితులకు అప్పగించాలని కెవిపిఎస్ నాయకులు రమణ, భూ పోరాట కమిటీ అధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహశీల్దార్ బాబుకు వినతిపత్రం అందచేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కొండూరు, కొర్లకుంట దళిత రైతులకు వారు సాగుచేసిన భూములను తిరిగి ఇవ్వడంలో తహశీల్దార్ నిర్లక్ష్యం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్ యక్రమంలో కార్యదర్శి రాము, మల్లి, గంగాధరప్ప, గంగాధర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది కెజిబివి విద్యార్థులు 2కె రన్

బెలుగుప్ప, అక్టోబర్ 31 ప్రభాతవార్త

2కె రన్ నిర్వహిస్తున్న పోలీసులు విద్యార్థులు

మండలకేంద్రంలో మంగళవారం పోలీసు సిబ్బంది, కెజిబివి విద్యార్థులు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ.. అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కెజిబివి విద్యార్థులను 2కె రన్‌ను ఏర్పాటు చేసి మన దేశానికి ఉప ప్రధాని సర్దార్‌వల్లభాయ్ పటేల్, మొదటి ప్రధాని ఇందిరాగాంధీ జాతి సమైక్యత గురించిసలహాలు, సూచనలు తెలియజేశారు. అందులో భాగంగా చనిపోయిన పోలీసుల గురించి, పోలీసులు అంటే వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీసులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో టీడీపీ సంబరాలు

తాడిమర్రి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఆత్మకూరులో టపాసులు పేల్చుతున్న దృశ్యం

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బెయిల్‌పై విడుదల కావడంతో తాడిమర్రి మండలం ఆత్మకూరు గ్రామంలో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు టపాసులు పేల్చి మిఠాయిలు పేల్చుకుని సంబరాలు చేసుకున్నారు. గత 50 రోజులుగా ముసుగు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆనంద వేడుకలు నిర్వహించుకున్నారు.

తాడిమర్రిలో.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బెయిల్‌పై రావడంతో తాడిమర్రిలో టిడిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ కూచిరాము ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు తరలి రాగా, మెయిన్ బజారులో పలు రకాల టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. ఇది జగన్ కుట్రకు మాజీ ముఖ్యమంత్రి బలయ్యారని, చివరికి న్యాయం గెలవాలంటూ పార్టీ నాయకత్వం పిలుపు మేరకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిమర్రిలోని పంచాయితీ కార్యాలయం నుంచి మెయిన్ బజారు మీదుగా హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూచిరాము, ధనుంజయ్‌నాయుడు, రామానాయుడు, దుర్గా, పాపారాయుడు, బ్రహ్మనాయుడు, ముసుగు శ్రీనివాసులు, నిడిగల్లు సర్పంచు భూషణం, మోదుగుల కుంట పాపారాయుడు, గణేష్, హరినాథ్, శివంపల్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ బైక్ ర్యాలీతో హోరెత్తిన తెదేపా సంబరాలు

ధర్మవరం,అక్టోబర్ 31,ప్రభాతవార్త:

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తెదేపా ఆధినేత చంద్రబాబుకు బెయిల్ రావడం పై ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో హోరెత్తించి తెదేపా శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఎలిసికెపురం పరిటాల శ్రీరామ్ తన కార్యాలయం వద్ద నుంచి ఈ బైక్ ర్యాలీ ప్రీరంభమై సాయిబాబా గుడి బస్టాండ్ మీదుగా కళా జ్యోతి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రధాన కూడళ్లలో జై చంద్రబాబు అనే నినాదాలతో బైక్ ర్యాతీని ఎన్టీఆర్ విగ్రహం వరకు కొనసాగించారు.పట్టణ కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులంతా ఘనంగా నివాళులర్పించారు.అనంతరం టపాసులు పేల్చుతూ,మిఠాయిలు పంచుతూ తమ అనందాన్ని వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏ తప్పు చేయక పోయినా స్కీల్ డెవలమ్మెంట్ ఆంశంపై చంద్రబాబును 53 రోజుల పాటు జైలులో అక్రమంగా నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కుట్రపూరిత రాజకీయాలతో చంద్రబాబుని తాత్కాలికంగా జైలుకు పంపినా,ఆయన నిజాయితీ ఏంటో తెలుగు ప్రజలందరికీ తెలుసన్నారు.ఆందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేవవ్యాప్తంగా ఆయన కోసం ఎంతో మంది ఈ రోజు చిన్న చిన్న గ్రామాల దగ్గర నుంచి మహానగరాల వరకు ప్రతి ఒక్కరూ ఆయన రాక కోసం ఎదురుచూశారని ఆయన రాకతో అన్నిచోట్ల ఒక పండుగ వాతావరణం ఏర్పడిదన్నారు.చంద్రబాబు ఇక ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన నాయకులంతా ఇప్పటి నుంచి నోరు అదుపులో ఉంచుకోవాలన్నారు.ఆయన ఏ తప్పు చేయలేదన్న విషయం మరికోన్ని రోజుల్లో రుజువు అవుతుందని చంద్రబాబు ఇక జనంలోకి వచ్చారంటే వైసిపి నాయకులకు రాజకీయంగా పతనం ప్రారంభమైనట్టేనని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో పరిటాల శ్రీరామ్‌తో పాటు సనత్ కుమార్,మహేష్ చౌదరి,పురుషోత్తం గౌడ్,కమతం కాటమయ్య,కత్తు బాబ్జీ,అనంతయ్య,జగం నరసింహులు,పని కుమార్,కేశిగాళ్ల శ్రీనివాసులు,చింతపులుసు పెద్దన్న తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు

గుత్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

గాంధీచౌక్ వద్ద టిడిపి సంబరాలు చేస్తున్న దృశ్యం

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం గాంధీచౌక్ వద్ద బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం చంద్రబాబు బెయిల్‌పై వచ్చారని త్వరలో నిర్దోశిగా కడిగిన ముత్యంలా బయటకు వచ్చి ప్రజల మధ్యన వుంటారన్నారు. కక్షసాధింపు దోరణితో వ్యవహరిస్తున్న జగన్ ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు రవిశంకర్‌గౌడ్, బద్రివలి, అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యదర్శులు అబ్దుల్‌జిలాన్, కోనేటిగోవిందు, దిల్‌కా శీనా, క్లస్టర్ కన్వీనర్లు శ్రీకాంత్‌చౌదరి, మహమ్మద్‌అలి, నాయకులు ఎస్ఎం బాష, వేణు, రియాజ్, కిట్టా, అబ్దుల్, జక్కా వీరన్న, సూరి, సర్పంచు భరత్, మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో విధులకు పునరంకితులమౌదాం
- ఎస్.పి ఎస్.వి.మాధవ రెడ్డి

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా ఎస్పి, పోలీసు అధికారులు

పుట్టపర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

అమరవీరులకు జోహారులు అర్పిస్తున్న దృశ్యం

అమరవీరులైన పోలీసుల త్యాగులను మరువమని, వారిని స్ఫూర్తిగా తీసుకొని పోలీసుల విధులలో పునరంకితుల మౌదామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి. మాధవ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం రాత్రి పుట్టపర్తి పట్టణంలోని హనుమాన్ సర్కిల్ వద్ద పోలీసు అమరవీరుల వారోత్సవాల ముగింపు సందర్భ

03ATP31.qxd:03ATP31.qxd 01/11/23 10:58 PM Page 1

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం - అనంతపురం ఒన్‌టౌన్ పట్టణ సిఐ వి.రెడ్డప్ప

అనంతపురం, అక్టోబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం నగరంలోని ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో ఎస్పీ, డీఎస్పీల ఆదేశాలతో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని సిఐ వి.రెడ్డప్ప తెలిపారు. మంగళవారం ప్రభాతవార్త దినపత్రికతో ఆయన మాట్లాడుతూ తమ పోలీసుస్టేషన్ పరిధిలో దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమస్యలు ఏవైన ఉంటే ప్రజలు తన ఫోన్ నెంబరు 9440796804కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. వెంటనే స్పందించి బాధ్యతాయుతంగా సేవలు అందిస్తామని అన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మహిళా సమస్యలను ప్రాధాన్యతగా తీసు కుని పరిష్కారం చూపుతామని అన్నారు. మట్కా, పేకా ట, పిడిఎస్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయమని అన్నారు. తమ పోలీసుస్టేషన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజలు కూడా తమ వంతు సహకారం అందివ్వాలని కోరారు. నేరాలను అదుపు లో ఉంచి ప్రజలు శాంతియుతంగా జీవనం సాగిం చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజ లు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. లోన్ యాప్‌ల జోలికి వెళ్లవద్దని యువతకు సూచించారు. అధిక వడ్డీ దారులు ఎవరైన వేధిస్తే పోలీసులను సంప్రదించాలని, చట్టపరంగా బాధితులకు న్యాయం చేస్తామన్నారు. వాహనయజమానులు కూడా మైనర్లకు, లైసెన్స్ లేని వారికి తమ వాహనాలను ఇవ్వొద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధ నలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు లకు సహకరించాలని కోరారు.

సిఐ వి.రెడ్డప్ప

లక్ష్యసాధనకు తిరుగులేని పోరాటం చేసిన ఉక్కు మనిషి

- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణరెడ్డి

- ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

పామిడి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

లక్ష్యసాధనకు తిరుగులేని పోరాటాన్ని సాగించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అం టూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణరెడ్డి కొని యాడారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలన పాలకులు నిష్క్ర మించాక 554 రాజ సంస్థానాలను భారతదేశంలో వీలీనం చేసిన ఘనత సర్దార్‌దే అని ఒంటిచేత్తో దేశ ఏకీకరణను సాధించి ప్రజల హృదయాల్లో చిరస్మర ణీయులుగా నిలిచిపోయాడని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ కృషి అనిర్వచనీయం అన్నారు. భాతర మొదటి హోం మంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివని తెలియజేశారు. ముక్కుసూటిగా వ్యవహరిస్తూ కడదాక విధినిర్వాహణకు అంకి తమై విలక్షణ వ్యక్తిత్వానికి నిలు వెత్తు ప్రతీకగా నిలిచిన మహో న్నతుడని అటువంటి మహనీ యుని ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ అభివృద్ధిని సాధించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణకుమార్, అధ్యా పకులు గోపి, రాధ, రఫి, శాంతకుమారి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటరీలు

పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం

అనంతపురం రూరల్,అక్టోబర్ 31 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష పథకమని ప్రజాప్రతినిధులు తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ గ్రామం సచివాలయం3లో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిసి నాయకుడు ధనుంజయ యాదవ్,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెడ్పిటిసి చంద్రకుమార్, మండల కన్వీనర్ రాధమ్మ,ఎంపిటిసి గాయిత్రిదేవి శ్రీనివాసులు,సర్పంచ్ తేజశ్వని హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపట్టారు. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగని రీతిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికీ వైద్య సిబ్బంది సందర్శించి బీపి,షుగర్, లాంటీ పరీక్షలు చేస్తూ వైద్య శిబి రాలు ఏర్పాటు చేసి చికిత్సఅందివడం జరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గత లో ఏ ముఖ్య మంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ధ వహించలేదని జ గనన్నకు రుణ పడి ఉంటామంటూ హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వై.పుల్లయ్య,నాయకులు, సచివాలయ కన్వీనర్లు, డాక్టర్లు, సచివాలయ ఉద్యోగులు,ఐసిడిఎస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ ఎంలు, వార్డు సభ్యులు, వలంటర్లీ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు అందజేస్తున్న దృశ్యం

ఐసిడిఎస్ వారుఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎన్ఎస్‌బిఎన్ విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు కుంభావత్ వందన భాయ్ నవంబర్ 1వ తేది నుంచి 10వ తేది వరకు విజయవాడలోని ప్రతిష్టాత్మక కేఎల్ యూనివర్సిటీలో 8 రాష్ట్రాల నుంచి ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలీఎంటీర్ల వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్‌డే పరేడ్‌కు ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం ఎంపిసి చదువుతున్న విదాయర్థిని కుంభావత్ వందన ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్‌రాజు తెలిపారు. ప్రీ రిపబ్లిక్‌డే క్యాంపులో జరిగే పోటీలో అత్యు త్తమ ప్రతిభ కనబర్చి ఢిల్లీలో రాష్ట్ర పతి ముందు జరిగే 2024 జనవరి 26 రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనే సువర్ణ అవకాశం దక్కుతుందని బాగా కష్టపడి మన కళాశాల పేరును దేశస్థాయిలో ఇనుమడింపజేయాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ తెలిపారు. విద్యార్థినిని అభినందించిన వారిలో కళాశాల కార్యదర్శి డాక్టర్ కె.నిర్మలమ్మ, కళాశాల అధ్యక్షులు పివి. రమణారెడ్డి, గవర్నింగ్ బాడీ మెం బర్స్ డాక్టర్.ఎం.రవీంద్ర, ఎ.ఎర్రిస్వామి, కళాశాల అధ్యాపకులు బృందం, నాన్ టీచింగ్ బృందం విద్యార్థినిని అభినందించిన వారిలో ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మాంటిస్సోరి పతకాల పంట

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్ నగర్‌లోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు కళాభారతి చైల్డ్ ఆర్ట్ అసోషియేషన్, ఔరంగబాద్ దేశ వ్యాప్తంగా నిర్వహిం చిన డ్రాయింగ్, కాలిగ్రఫీ ఫోటోలలో పాల్గొని జాతీయ స్థాయిలో ప్రతిభ కన బర్చి బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు చేజిక్కించుకున్నారు. ఈ సంద ర్భంగా విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ సి.సూర్య నారాయణరెడ్డి మాట్లాడుతూ.. వై.హృతిక్ ఎల్‌కెజి, జి.నైనిక 3వ తరగతి, కె.ఉదయ్ 4వ తరగతి, పి.శ్రావ్య7వ తరగతి, కె.తీర్థశ్రీ 10వ తరగతి, డ్రాయింగ్ పోటీలలో ఆర్‌మోక్షిత్ 5వ తరగతి, జిమోక్షితసాయి 7వ తరగతి, కోలిగ్రఫీ పోటీలలో జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచి బంగారు పతకాలు, బాల కళారత్న అవార్డులు, ప్రశంసా పత్రాలు కైవసం చేసుకున్నారని అంతేకాకుండా తమ పాఠశాల విద్యార్థులు విద్యా సంబంధిత విషయాలతో పాటుగా డ్రా యింగ్, కాలిగ్రఫీ, వ్యాసచరన వంటి పలు అంశాలలో ప్రతిభ కనబర్చి నం దుకు నేషనల్ యాక్టివిటీ స్కూల్ అవార్డును కూడా తమ పాఠశాల చేజిక్కిం చుకుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కె. మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెలుపొందిన పతకాలనుచూపుతున్న విద్యార్థులు

పటేల్ పోరాట పటిమ యువతకు స్ఫూర్తి దాయకం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

.ప్రభుత్వ కళాశాలలో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చరిత్ర, రాజనీతి శాస్త్ర విభాగాలు, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనేక సంస్కృతులు, భాషలతో మిళితమైన దేశం భారతదేశమని పేర్కొన్నారు. 1947 స్వాతంత్ర్యం తర్వాత అనేక స్వదేశీ సంస్థానాలను ఏకం చేసి సమైక్య భారతావనని చేయడంలో సర్దావ్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ రోజు మనం చూస్తున్న సమైక్య భారతావని పటేల్ యొక్క గొప్పతనం వలనే సాధ్య మైం దన్నారు. పటేల్ యొక్క పోరాట పటిమ, దూరదృష్టిని, యువతకు స్ఫూర్తి దాయకమని తెలియజేశారు. అనంతరం జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు సుధాకర్, బాలాజీ నాయక్, జయలక్ష్మి, సోమశేఖర్, విష్ణుప్రియ, చరిత్ర విభాగాధిపతి అనంతరెడ్డి, అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

భారత జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనివి

సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, కార్యదర్శి

అనంతపురం రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:

భారత జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, పంచాయితీ కార్యదర్శి ఇదయతుల్లా తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలోని నాలుగు సచివాలయాల్లో సర్పంచ్ అధ్యక్షతన కార్యదర్శి ఇదయతుల్లా జాతీయ ఐక్యత దినోత్సవం,సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని సచివాలయాల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిశాయని,అదే విధంగా దేశ ఐక్యతకు నిలువెత్తు సాక్ష్యంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ నిలిచార న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాలుగు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ఆన్‌సెట్ సిఇఓ కేశవులు నాయుడు పార్వతిపురంకు బదిలీ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఆన్‌సెట్ సిఇఓ కేశవులు నాయుడు పార్వతిపురంకి బదిలీ అయిన సందర్భంలో ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోషియేషన్ అధ్యక్షులు రైపర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ రవీంద్రరెడ్డి మాట్లాడుతూ.. కేశవులు నాయుడు లాంటి మంచి కార్యదర్శి బదిలీ కావడం దురదృష్టకరమని ఎక్కడైనా ప్రభుత్వం ఉద్యోగంలో బదిలీ, పదవీ విరమణ సహజమని ఎక్కడైనా పని చేయక తప్పదని, ఇండోర్ స్టేడియం అభివృద్ధికి తాను ఎంతో తోడ్పాటునందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ విశ్వనాథ్‌చౌదరి, చీఫ్ కోచ్ నరసింహారెడ్డి, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ గోవర్ధన్ శ్రీనివాసులు, స్టేడియం క్రీడాకారులు పాల్గొని సన్మానించారు.

ఆన్‌సెట్ సిఇఓను సన్మానిస్తున్న దృశ్యం

రుద్రంపేటలో చౌకధాన్యపు డిపో విజిలెన్స్ కమిటీ ఏర్పాటు

కమిటీ చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

అనంతపురం రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో గల చౌకధాన్యపు డిపో డిలర్లు ప్రభుత్వం అందజేసే ఉచిత బి య్యంతో పాటు నిత్యవసర సరు కులు సక్రమంగా అందజేస్తు న్నా రాలేద అని తెలుసుకుని వాటీని తనిఖీ చేయడం కోసం గ్రామంలో రెవిన్యూ అధికారులు ఒక విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కమిటీకి చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్‌ను,నాలుగురిని సుభద్రమ్మ,రామయ్య,బాల,డేరా జ్యోతిలను మెంబ రులుగా ఎంపిక చేయడం జరిగిందని రెవిన్యూ అధికారులు తెలిపారు. చైర్మన్ ఆధ్వర్యంలో వీరు అందరు గ్రామంలోని చౌకధాన్యపు డిపోలను నిత్యం పరివేక్షణ చేసి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఉచిత బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు సక్రమంగా అందజేస్తున్నారాలేదని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ రాజేశ్వరి,కార్యదర్శిఅనిత తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

వృద్ధి హోమ్స్ ద్వారా సొంతింటి కల సహకారం

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో చిన్న తరహా గృహ రుణాలను అందించేందుకు సిరీస్ఏలో భాగంగా ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో రూ.150 కోట్లను సమీకరించినట్లు వృద్ధి హోం ఫైనాన్స్ వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుంకు రామ్ నరేష్ పేర్కొన్నారు. ఈ సంస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో గృహ రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సేకరించిన ఈ నిధులతో వాయపారాన్ని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం, సాంకేతికతను బలోపేతం చేయడం, రాబోయే బ్రాంచ్ మౌలిక వసతులు, ఉద్యోగ కల్పన కోసం ఉపయోగిస్తారన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం, ధర్మవరం, హిందూపురం, తిరుపతి, కర్నూలు, నెల్లూరు, మదనపల్లె, కర్ణాటకలోని బెంగుళూరు, హోసకోట్, నేలమంగళ, చందాపుర, కెంగేరి, బంగారుపేట, చిక్కబళ్లాపుర, మైసూర్, మద్దూర్, తుమకూరు, బీదర్, హుబ్లీ, బెలగాని, గుల్బర్గా పట్టణా ల్లో ఇరవై శాఖలను వృద్ధి హోం ఫైనాన్స్ కంపెనీ ప్రారంభించిందన్నారు. రాబోయే రోజుల్లో సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు క్రెడిట్ యాక్సెస్‌ను విస్తరించేందుకు వృద్ధి కట్టుబడి ఉందన్నారు.

మోదీని గద్దె దింపుతాం జగన్‌ను ఇంటికి పంపిస్తాం

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

అక్కడ మోదీ ఇక్కడ జగన్ పాలన దుర్మార్గంగా తయారైందని వేల మంది కార్మికులకు ఉపాధి కల్పించిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేయకుండా ఆపాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐటియుసి జిల్లా మాజీ కార్యదర్శి జాఫర్, ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ మల్లికార్జున పేర్కొన్నారు. ఎఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని యూనియన్ కౌన్సిల్ సభ్యులు మంగళవారం అట్ట హాసంగా నిర్వహించారు. ముందుగా యూనియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షు దురాజేష్‌గౌడ్ అధ్యక్షతన వివిధ ప్రజా సంఘాల కార్మి కులతో కలసి మున్సిప ల్ కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఎఐటియుసి పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో 104 మీటర్ల పొడవైన ఎఐటియు సి జెండాను ప్రదర్శించి నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కృష్ణ కళా మందిర్ వద్ద కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ సంబరాలు చేసు కున్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. 32 మంది కార్మికుల బలిదానాలతో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదిస్తూ పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మా గారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుంటే అడ్డుకోవాల్సిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రానికి వత్తాసు పలకడం దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా ఉందని విరుచుకు పడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు రమణ, అల్లిపీర, ఏఐటి యుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, కార్యనిర్వహక అధ్య క్షుడు కృష్ణుడు, జిల్లా సహాయ కార్యదర్శి రాజు తదితర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

న్యాయానికి సంకెళ్లు వేయలేరు - ధర్మో రక్షిత రక్షిత:

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెఎల్ మురళీ, బట్టా బుగ్గయ్య చౌదరి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా మంగళవారం అనం తపురం అర్బన్ నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు జెఎల్.మురళీధర్, బట్ట బుగ్గయ్య చౌదరి నాయత్వంలో నాయ కులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మిఠాయిలు పంచి పెట్టారు. అర్బన్‌లో పలు చోట్ల బాణాసంచాకాల్చి, రంగులు చల్లుకొని పండుగలా నిర్వహించారు. న్యా య మే గెలిచిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సైకో జగన్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ఎన్నికల యుద్ధంలోనే ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెబుతారని తెలియ జేశారు. ఈ సైకో జగన్ ప్రభుత్వా ని కి రాబోయే రోజుల్లో ఎన్నికల యుద్ధంలోనే ప్రజలు తమ ఓటుతో బుద్ధిచె బుతారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సద్దల చెన్నప్ప, వెంకటాద్రి, లోకనాథ్, శ్రీధర్‌రాయల్, మధన్ మోహన్, ప్రభాకర్‌రెడ్డి, గురు, అనిల్ నాయుడు, అంకె గంగాద్రి, సులోచనమ్మ, రమాదేవి నూర్జహాన్, శీన, వెంకీ తదితర నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నేతలు

ఎన్టీఆర్ విగ్రహానికినివాళులు అర్పిస్తున్న దృశ్యం

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

- జిల్లా మలేరియా అధికారి ఓబులు - ముగిసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాలు

శింగనమల, అక్టోబర్ 31 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాయని, జిల్లా మలేరియా అధికారి ఓబులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉల్లికంటిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఎంపిడిఓ నిర్మలా కుమారి, గ్రామ సర్పంచు పరందామ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందుబాటులో ఆధునిక వైద్య సేవలు ఉండాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మొదలు పెట్టిందన్నారు. గ్రామస్థాయిలో విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి వారికి ఫ్యామిలీ డాక్టర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఏవైనా ఆరోగ్య సమస్యలుంటే వెంటనే పరిష్కరించేందుకు అవకాశం ఉంద న్నారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని అందించారు. నేటితో మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాలు ముగిశాయి. ఈ సందర్భంగా అధికారులు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్డి మురళీకృష్ణ, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి ఓబులు

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఇందిరా గాంధి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నాయకులు

- ఇంధిరా గాంధి 39వ వర్ధంతి

- సర్ధార్ వల్లబాయ్ పటూల్ 148వ జయంతి

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబర్ 31,ప్రభాతవార్త: స్థానికి కాంగ్రెస్ కమిటి కార్యాలయం భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న మరియు భారత తొలి ఉప ప్రధాన మంత్రి,తొలి హోమ్ మంత్రి, ఉక్కు మనిషి భారతరత్న సర్ధార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ మాజీ ప్రధాని ఇందిరా గాంధి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళుల ర్పించారు.ఇందిరా గాంధి యేక్క స్ఫూర్తి తీసుకోని పార్టీని అభివృద్ధి చేయాలని నాయకు లకు, కార్యకర్తలకు కోరడమైనది.ఈ కార్యక్రమం జిల్లా జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగి ంది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, కార్యదర్శి కడియాల ఫకృద్ధీన్,ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్ చరణ్ యాదవ్,నగర మైనార్టీ అధ్యక్షులు శర్మాస్ వలి,నాయకులు ఎంఎండి ఇమామ్ తదితర నాయకులు,కార్యకర్తలు జయంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఇందిరా గాంధి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

In the Court of the Prl. Senior Civil Judge, Ananthapuramu

E.A. No:274/2023 in

E.P.No.05/2018 in O.S.No.588/2015

Between :

B.Sunki Reddy ...Petitioner/D.Hr

And

Smt Y.Lakshmi Devi ...Respondent/J.Dr

Notice J.Dr

To : Smt Y.Lakshmi Devi, W/o Y.Rama Swamy, Thumucherla Village and Post, Kanaganipalli Mandal, Anantapuramu Dist.

పై కేసులో డిక్రీహోల్డర్ J.Dr. యొక్క ఆస్తిని వేలంకు తెచ్చియున్నారు. ఆస్తి యొక్క వేలము ప్రారంభ అమీనా మదింపు విలువ రూ.10,00,000/- నుండి రూ.6,00,000/- తగ్గించుట కొరకు D.Hr E.A.No: 274/2023 U/Rule 277(2) C.R.P. R/W 151 CPC క్రింద అర్జీ దాఖలు చేసియున్నారు. ఈ పిటీషన్‌లో ప్రతివాదికి నోటీసు (J.Dr.కు) జారీ చేసియున్నారు. కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కోర్టు వారు పై కేసు వాయిదా 09-11-2023వ తేదికి వేసియున

టిడిపి, జనసేన పొత్తుతో వైకాపాలో గుబులు

- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్

సమావేశానికి హాజరైన టిడిపి, జనసేన నాయకులు

కదిరి టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

టిడిపి, జనసేన పొత్తుతో వైకాపాలో గుబులు మొదలైందని టిడిపి నియో జకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, మా జీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మంగళ వారం పట్టణంలోని సాయి గ్రాండ్‌లో టిడిపి-జనసేన పార్టీ ఉమ్మడి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించి నప్పుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చూపించిన తెగువ హర్షించ దగ్గ విషయమన్నారు. టిడిపి, జనసేన పార్టీ పొత్తుతో సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెన్నులో వనుకుపు ట్టుకొస్తోందని ఆరోపించారు. నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజా సంక్షే మా న్ని గాలికి వదిలేసిన అధికార పార్టీ ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ తీవ్ర ఇబ్బం దులకు గురిచేస్తోందని దుయ్యబట్టారు. జగన్ చేస్తున్న అరాచక పాలన ను అంతమొందించాలనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల లక్ష్యమన్నారు. దేశ చరి త్రలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత కక్ష సాధింపు చర్యల కు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపా నం చేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎం దుకు ఆ హామీని విస్మరించారో ప్రజలకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉం దని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్‌తోపాటు మంత్రులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణలు మద్యం వ్యాపారం చేస్తున్నారని తెలి పారు. గతంలో రోజా మద్యం దుకాణాల ముందు సీసాలను పగలగొట్టి హం గామా చేశారని, ఈ రోజున కల్తీ మద్యం కనపడటం లేదా అని ప్రశ్నిం చారు. ప్రజలను మోసం చేసి నిట్టనిలువు దోపిడి చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఎటువంటి తప్పు చేయ నప్పటికీ అక్రమంగా అరెస్టు చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉం దని తెలిపారు. స్కిల్ కేసులో ముద్దాయిలుగా ఉన్నవారంతా బెయిల్‌పై ఉంటే కేవలం చంద్ర బాబుపైన అక్రమ కేసులు పెట్టి 52 రోజుల పాటు జైల్లో పెట్ట డం సబబు కాదన్నారు. పవన్‌కళ్యాణ్, నారా లోకేష్ యాత్రలను అడ్డుకుంటే ప్రజలను మభ్యపెట్టాలని చూసిన జగన్‌కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతై నా ఉందన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్లు అక్రమంగా సం పాదించిన జగన్‌మోహ న్‌రెడ్డి నీతులు మాట్లాడటం విడ్డూరమన్నారు. జనసేన, టిడిపిలతో కలిసి ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలదే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బైర వ ప్రసాద్, నాయకులు చలపతి, డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన ప్రాంతాలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

- ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

- అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర నేతలు డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలపై ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, సాగు తాగునీటి విషయంలోనూ, పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తూ, కంటి తుడుపు చర్యలతో సరిపెడుతున్నాయని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర నాయకులు విమర్శించారు. ముఖ్యంగా అత్యంత వెనుకబడిన దేశంలోనే రెండో అతి పెద్ద కరువు ప్రాంతం గా ఉన్న అనంతపురంజిల్లాతోపాటు రాయలసీమలో ప్రజలు, రైతన్నలను ఆదుకోవడంలో తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నా య ని, పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలు చూస్తున్నాయి తప్పా.. దీర్ఘ కాలిక ప్రయోజనాలు కల్పించే కార్యచరణచేయడం లేదని ధ్వజమెత్తారు. మంగళవారం అనం తపురంలోని ఎస్కేయూనివర్సిటీ వద్దనున్న ఆకుతోట పల్లిలో గంటల నారాయణరెడ్డి ఫౌంహౌస్‌లో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షు లు కెవి.రమణ అధ్యక్షతన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగి ంది. ఈ సందర్భంగా కెవి.రమణ అధ్యక్షోపన్యాయం చేస్తూ, రాజకీయ పార్టీలు రాష్ట్ర ంలోని మూడు ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి ఆ దిశగా ఉద్య మాలు నిర్వహింయచేందుకు సమగ్ర కార్యచరణతో ముందుకు వెళ్తోం దన్నా రు. సా గునీటి జలాలను కేటాయిం పులకు అనుగుణంగా సాధిం చాల్సిన అవసరం ఉందని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు నీటిని నిలువ ఉంచుకోవడానికి అవసరమైన స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేయాల్సి ఉందని, క్రిష్ణా, తుంగభద్ర జలాలు రాయలసీమకు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపిఎస్ ఎస్ గౌరవా ధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది ఆలూరు రామిరెడ్డి మాట్లాడుతూ.. తరతరాలుగా వెనుకబడిన రాయలసీమ, అనంతపురం జిల్లాను ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక, ప్రత్యేక రాష్ట్ర విభజనచట్టంలోని అంశాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు. ఆకుతోటపల్లి గంటల నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్ర భుత్వం ఓట్ల కోసం రాజకీయ నిర్ణయాలు చేస్తందని విమర్శించారు. ఉపా ధ్యక్షులు గాజుల వెకటసుబ్బయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు ప్రాం తాల సమగ్రాభివృద్ధికి, రాయలసీమ ఉత్తరాంధ్ర వటి కరువు ప్రాంతాలను కాపాడుకోవడానికి ఐక్య కార్యచరణతో ఉద్యమాలు చేయక తప్పదన్నారు. ఈ సమావేశంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర ప్రధా న కార్య దర్శి రాజా హోన్నూర్, నాయుడు, పెద్దిరెడ్డి, సహాయ కార్యదర్శిలు రాజేశ్వ రి, కృష్ణవేణి, సభ్యులు బెస్త శ్రీనివాసులు, కుళ్లాయప్ప, శ్రీనివాసు లురెడ్డి, గంజి మురళీ, కోదండరాం, లక్ష్మినారాయణరెడ్డి, రాయుడు తదిత రులు పాల్గొన్నారు.

అనంత నీటిఎద్దడి సమస్యను పరిష్కరించండి

- కలెక్టర్‌కు వినతిని అందిస్తున్న డాక్టర్ శైలజనాథ్

కలెక్టర్‌కు వినతిని అందజేస్తున్న దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్,అక్టోబర్ 31,ప్రభాతవార్త: జిల్లాలో సాగు నీరు,తాగునీటికి తీవ్ర కష్టం ఏర్పడుతుంది ఇప్పటికే మీరు నీటి కొరత గమనిస్తున్నారు. జిల్లలో అన్ని ప్రాంతాలలో తీవ్ర వర్షాభావంతో ఇబ్బందులు పడుతున్నారు.జిల్లా కరువు వైపు ప్రయాణిస్తుంది.అలాగే పసిబిడ్డలాగా పెంచుకుంటున్న పండ్ల మొక్కలు బోర్లలో నీరు తగ్గిపోయి అవి కండ్ల ముం దు ఎండిపోయి రైతు ఏమి చేయలేని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.నీటా యాజమాన్య నిర్వహణ సరిగి లేదనిపిస్తుంది.ఇప్పుడు తుంగ భద్ర నుండి రావాల్సిన నీరు తక్షణం విడుదల చేయించుకోవాలి.పీఏబీఆర్‌లో ఐదు టిఎంసీల పైన నిత్వ ఉండాలి. హంద్రీనీవా అనంతపురం జిల్లా ప్రజలకు సాధియుకున్న ఒక కల,జిల్లాకు వరం అని రైతుకు అందదండగా ఉంటా దని, ఆ రోజు మన జిల్లా ప్రజానికానాకి చెప్పాం కనుక హంద్రీనీవా నీరు మొత్తం ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని చెరువులు నింపాలి.తాగునీరు అవసరం తీరిన తరువాత మిగతా జిల్లాల గురించి ఆలోచించాలి.పిఏబిఆర్‌లో రెండు టిఎంసీలు ఉంటే ఒక టిఎంసీ డెడ్ స్టార్ట్‌గా ఎంపిఆర్‌లో ఒన టిఎంసీ ఉంటే 0.5 జీరో డెడ్ స్టార్‌గా ఉంది.ఇప్పటికే నీటి కొరత అర్థమైంది .రైతాం గం ప్రజలు బాధపడుతున్నారు.ముఖ్యంగా హద్రీనివా నీరు ఉమ్మడి జిల్లాకు తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.హంద్రీనివా నీరు జీడిపల్లి రిజ్వాయర్లో నింపిన తరువాత పై నుండి వచ్చే నీరు పిఏబిఆర్ ద్వారా నీరు తరలించాలి.ముఖ్యంగా సత్య సాయి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ శ్రీరామ్‌రెడ్డి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ అనంతపురం నగర డ్రిం కింగ్ వాటర్ స్కీమ్ వీటి యేక్క నీటి లభ్యత పిఏబిఆర్ నుండి గమనించాలి, హంద్రీనీవా నీరు జిల్లాకు ఉపయేగించాలని విజ్ఞప్తి చేస్తుంన్నాం.హంద్రి నీవా నీరు జీడిపల్లి రిజర్వాయర్‌లో నింపి దాని నుండి పీఏబిఆర్ ద్వారా మీరు ఇతర ప్రాం తాలకు తరలించాలి.ఉమ్మడి అనంతపురం జిల్లా తరుపు విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి,రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ,జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు,ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్ చరణ్ యాదవ్,సెక్రటరీ కడియాల ఫకృద్ధిన్,జిల్లా నాయకులు ఎంఎండి ఇమామ్, పూల ప్రసాద్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరమేశ్‌వర్‌రెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొని రాష్ట్ర పిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శైలజనాథ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి ఇవ్వడం జరిగింది.

న్యాయం గెలిచింది....ప్రజాస్వామ్యం బ్రతికింది - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

న్యాయం గెలిచింది... ప్రజాస్వామ్యం బ్రతికింది...అంటూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యం తర బేయిలు మంజూరు చేయడాన్నివ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అభివర్ణించారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జగన్ రెడ్డి కక్షపూరిత ధోరణితో వ్యవస్థలను మేనేజ్ చేస్తూ బాబును బంధించాలని ఎన్ని కుయుక్తులు పన్నినా ధర్మం ఆయనవైపు ఉందన్నారు. కావబట్టి ఆయనకు బేయిల్ లభించిందని, నాలుగు వారాల పాటు బేయిల్ మంజూరు కావడానికి న్యాయానికి దిక్కిన ఒక విజయంగా భావిస్తున్నానన్నారు. ప్రజలు చంద్రబాబు వెంట ఉన్నారని, బేయిల్ రావడంతో జగన్మోహన్ రెడ్డి గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని, పసలేని చంద్రబాబుని బంధించాలని చూసిన జగన్మోహన్ రెడ్డికి న్యాయస్థానం తీర్పు చెంపపెట్టలాంటిదన్నారు. తెలుగువారంతా సంబరాలు చేసుకుంటున్నారని, ఇది ప్రజా విజయమని పల్లె పేర్కొన్నారు. అసలు యుద్ధం ఇప్పటి నుండి ప్రారంభమైందని పల్లె పేర్కొన్నారు.

కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ, పంచాయితీ రాజ్ ప్లామెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపి

స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

మంగళవారం పార్లమెంట్ భవనంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయితీ రాజ్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపి తలారి రంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వాలతో పోలి స్తే కేంద్ర ప్రభుత్వం పింఛన్ డబ్బులు తక్కువ ఇస్తున్నారని రాష్ట్రాలకు సమానంగా కేంద్ర ప్రభుత్వం కూడా పింఛన్ డబ్బులు పెంచాలన్నారు. సబ్‌కా సాత్ (అందరినీ కలుపుకొని పోవాలని) భారత ప్రధాని నరేంద్రమోదీ పార్లమెంట్‌లో ప్రతి సమావేశంలో కూడా చెప్తా ఉంటారన్నారు. భారతద ేశంలో ట్రాన్స్ జెండర్‌లకు మాత్రం పింఛన్లు ఇవ్వడం లేదని సామాజికంగా వెనుకబడిన వారికి ఇబబ ంది అవుతుందని ట్రాన్స్ జెండర్‌లు ఇవాల్టికీ కూడా జీవనోపాది అడుక్కోవడం మీదనే ఆధారపడుతున్నారనిచాలా చోట్ల వారు కనిపిస్తున్నారని వారికి భారత ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని ఇది తప్పు డు విధానమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం వారికి పింఛన్ ఇస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని తప్పు బట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 100 శాతం గడప వద్దకే పింఛన్‌ను ఇస్తోందని, భారతదేశంలో కూడా ప్రతి ఇంటికీ వెళ్లి కేంద్రప్రభుత్వం పింఛన్లు ఇవ్వాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు.

సంక్షేమ పాలనకు ప్రజల ప్రశంసలు - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆనందంగా జీవిస్తూ సంక్షేమ పథకాల సాయంతో సగౌరవంగా పనిచేసుకుంటున్నామని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యేకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆప్యాయంగా అందరిని పలుకరిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రభుత్వం నుండి చేకూరిన లబ్దిని వివరించారు. సంక్షేమ బుక్‌లెట్ అందించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబంలో చోటు చేసుకున్న పురోగతి గుర్తించాలన్నారు. టిడిపి చెబుతున్న మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వారి మాటల పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండా లని కోరారు. సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరో సారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీచైర్మన్ నార ్ల సత్యనారాయణరెడ్డి, ఎంఎస్ ఎంఇ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, జెడ్‌పివైస్‌చైర్ పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, మండల అధ్యక్షు లు నాగేశ్వరరావు, సర్పంచు మన్నిల సుప్రియ, సొసైటీ బ్యాంకు చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కటౌట్‌కు రక్తాభిషేకం

- పరిటాల వర్గీయుల ఉత్సాహంతో పొట్టేలు బలి

పొట్టేలు నరికి చంద్రబాబునాయుడు కటౌట్‌కి పాలాభిషేకం చేస్తున్న దృశ్యాలు

అనంతపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత, మాజీ ము ఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మంగళ వారం రాజ మండ్రి జైలు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన నేపథ్యంలో సంతోషంతో పరిటాల వర్గీయు లు పొట్టేలు బలిచిచ చంద్ర బాబునాయుడు కటౌట్‌కు రకా భిషేకం చేసినట్లు తెలియవచ్చింది. ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ వర్గీయులు ఈ విధంగా పొట్టేలు బలిచిచ చంద్రబాబు కటౌట్‌కు రక్తాభిషేకం చేసినట్లు వాట్సాప్‌లో వైరల్ అయింది. అయితే ఈ సంఘటన ఎప్పుడు జరిగింది, ఏ గ్రామంలో జరిగింది అన్నది తెలియ రావ డం లేదు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు కటౌట్‌కు రక్తాభిషేకం అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన రాప్తాడు నియోజ కవర్గంలో జరిగిందా..? లేక ధర్మవరం నియోజకవర్గంలో జరిగిందా అన్నది తెలియాల్సి ఉంది. అనంతపురం జిల్లాలో పలు ప్రాంతా ల్లో చంద్ర బాబు బెయిల్‌పై బయటకు వచ్చి బెయిల్‌పై జైలు నుంచి బయటికి వచ్చిన నేపథ్య ంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పలు చోట్ల బాణా సంచా పేల్చి ఆనందో త్సవాలు జరుపకున్నారు. కొన్ని చోట్ల చంద్రబా బు కటౌట్‌కు పాలాభిషేకం చేయడం, గుళ్లల్లో పూజలు చేసి టెంకాయ కొట్టడం, స్వీట్లు పంచుకోవడం లాంటి సంఘటనలు జరిగాయి.

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో విధులు నిర్వర్తిద్దాం

జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

బెలూన్లు, తెల్లపావురాలను ఎగురవేస్తున్న ఎస్పీ అన్బురాజన్

2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ అన్బురాజన్

2కె రన్‌లో పాల్గొన్న ఎస్పీ అన్బురాజన్

అనంతపురం, అక్టోబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి

మాజీ ఉప ప్రధా ని, ఉక్కు మనిషి సర్దార వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో రక్షణ బలగాలు దేశ అంతర్గత భద్రతను కాపాడు తున్నాయని, తాము కూడా సమర్థ వంతంగా విధులు నిర్వర్తిద్దాని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బు రాజన్ తెలిపా రు. మంగళవారం సర్దార్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాల యం ఆవరణంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం 2కె రన్‌ను ప్రారంభించారు. బెలూ న్లు, తెల్లపావురాలను ఎగురువే శారు. జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణ లోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద 2కె రన్‌ను జఇజిల్లా ఎస్పీ ప్రారం భించారు. అంబేద్కర్ కూడలి, సప్తగిరి సర్కిల్, సుభాష్‌రోడ్డు, క్లాక్‌టవర్ రోడ్డు, పోలీసు పరేడ్ మైదానం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ స్వాతంత్ర్య సమరయోధునిగా అనేక సేవలు అందించా రని అన్నారు. హైదరాబాద్, జొనాఘడ్, జమ్ముకాశ్మీర్ సంస్థానాలను అతి తక్కువ కాలంలో పోలీసు, మిలటరీ బలగాల ద్వారా విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తిద్దామ ని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు విజయభాస్కర్‌రెడ్డి, ఎ.హనుమంతు, ఏ.ఆర్. డీఎస్పీ మునిరాజు, సిఐలు ప్రతాప్‌రెడ్డి, రెడ్డప్ప, శివరాముడు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు మండల స్థాయి జగనన్నకు చెబుదాం నవంబర్ 3వతేదీకి వాయిదా - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

గుంతకల్లులో జరగనున్న మండల స్థా యి జగనన్నకు చెబుదాం కార్య క్ర మాన్ని నవంబర్ 3వతేదీకి వాయిదా వేయడం జరి గిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. గుంతకల్లు మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించాల న్నా రు. నవంబర్ 3వతేదీ శుక్రవారం జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని గుంత కల్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

దేశసమైక్యతకు మారుపేరు సర్దార్ వల్లభాయ్ పటేల్

(మొదటి పేజీ తరువాయి)

సేవలు మరువలేనివన్నారు. మహాత్ముల ఆశయాలవల్ల నేడు మనం స్వేచ్ఛగా, ఐక్యంగా జీవిస్తున్నామన్నారు. స్వాతం త్ర సమరయోధులను ఎట్టిపరిస్థితుల్లోను మరువరాదని, ఆ త్యాగధనులను స్ఫూర్తిగా చేసుకొని విధులు నిర్వహిద్దామన్నారు. పటేల్ లండన్‌లో లాయ ర్‌గా విద్యాభ్యాసం చేశారని, మహాత్మాగాంధీ జీ నాయకత్వంలో కొనసాగిన ఉద్యమాల్లో పాలుపంచుకున్నాడన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం చాలా సాంఘిక ఉద్యమాలు చేశారని, గుజరాత్ రాష్ట్రంలో మద్యపానం, అస్పృ శ్యత, కులవివక్షలకు వ్యతిరేకంగా పని చేశారన్నారు. గత 9 రోజులుగా పోలీ సు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా పోలీస్ వారు అనేక కార్యక్రమాలు చేపట్టారని, అమరులైన పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల వారో త్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేత లుగా నిలిచిన వారికి జిల్లా కలెక్టర్ ఎస్‌పిల చేతుల మీదుగా బహుమతలు ప్రదానం చేశారు. వ్యాసరచన పోటీల్లో కళాశాల విద్యార్థులలో మొదటి బహుమతి మైత్రికి రూ.5వేలు, ద్వితీయ బహుమతి నఫీషియకురూ.3 వేలు, తృతియ బహుమతి సిరికి రూ.2 వేలు అందజేశారు. అలాగే పోలీస్ పిల్లలకు నిర్వహించిన పోటీలలో వైష్ణవికి మొదటి బహుమతి, అనసూయకు రెండవ బహుమతి, యశ్వంత్ నాయక్‌కుమూడవ బహుమతి అందుకు న్నారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కొత్తచెరు వు పోలీస్ స్టేషన్‌లో పని చేసే సౌందర్య, దిశా కానిస్టేబుల్ నర్మద, కానిస్టే బుల్ హర్షవర్ధన్‌లు నిలిచారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల లో సుమిత్ర, భానుసాయి, యశ్వంత్‌కుమార్ రెడ్డిలు నగదు ప్రోత్సా హలను అందుకున్నారు. పోలీస్ పిల్లలకు నిర్వహించిన పోటీలలో సాత్విక్, వైష్ణవి, హర్షితలకు నగదు బహుమతులు అందించారు. పోలీసు వారికి నిర్వ హిం చిన పోటీలలో టెక్నికల్ ఎస్ఐ వెంకటేశ్వర రావు, కానిస్టేబు ళ్ళు శ్రీనాథ్, నర్మదాలకు నగదు ప్రోత్సాహక బహుమతలు అందజేశారు. అదే విధంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు కన్సలేషన్ బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్.విష్ణు, డిఎస్‌పి వాసుదేవ్, ఎఆర్‌డిఎస్‌పి విజయ్‌కుమార్, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, సిఐలు రాగిరి రామయ్య, కొండారెడ్డి, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, టైటాస్, నారాయణ, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, ప్రదీప్ సింగ్, పోలీసు అధికా రులు, సిబ్బంది వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 31 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని పాత ఆర్డీఒ కార్యాలయం కాం పౌండ్‌లో వున్న ఈవిఎం గోడౌ న్‌లో మంగళవారం ఈవి ఎం లు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల కమీషన్ నియ మ నిబంధనల ప్రకారం ఫస్టులె వల్ చెకింగ్ కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార ్యక్రమంలో ఫస్ట్ లెవల్ చెకింగ్ సూపర్‌వైజర్ రవీంద్ర, డిపిఒ ప్రభా కర్‌రావు, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, గుర్తింపు పొం దిన రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే సంక్షేమపాలన - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్,

అక్టోబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపితోనే సంక్షే మపాలన సాగుతోందని ఎమ్మె ల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొ న్నారు. పట్టణంలోని అంబేద్క ర్‌నగర్, నూతన కూర గాయల మ